క్లుప్తంగా

కంప్యూటర్ శిక్షణ ఉపయోగకరం



విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రదానం చేస్తున్న రాజు

విజయనగరం: విద్యార్థులకు కంప్యూటర్ శిక్షణ చాలా ఉపయోగకరమని విశ్రాంత ప్రిన్సిపాల్ టీఎల్ఎన్ మూర్తి అన్నారు. డిమ్స్ కంప్యూటర్ శిక్షణ సంస్థ 30వ వార్షికోత్సవం సందర్భంగా సంస్థ కార్యాలయంలో బుధవారం జరిగిన వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిమ్స్ అధినేత రాజు మాట్లాడుతూ, జిల్లాలో ప్రభుత్వ సంస్థల ద్వారా అనేక మంది ఉద్యోగులకు కంప్యూటర్‌లో శిక్షణ అందించినట్లు చెప్పారు. మెరిట్ సాధించిన పేద విద్యార్థులతో పాటు వాసవీ, రోటరీ క్లబ్‌ల ద్వారా అనేకమంది విద్యార్థులకు ఉచితంగా శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు సుమారు 35 వేల మంది విద్యార్థులు శిక్షణ పొంది వివిధ ఉద్యోగాలలో స్థిరపడినట్లు చెప్పారు. అనంతరం విద్యార్థులకు సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ భాగ్యలక్ష్మి, బ్రాంచ్ ఇన్‌చార్జ్ సురేష్, సీనియర్ ఫ్యాకల్టీలు భవానీ, శంకర్, అంజలి, తదితరులు పాల్గొన్నారు.

గులివిందలపేటకు రహదారి మంజూరు

పూసపాటిరేగ: మండలంలోని పతివాడ పంచాయతీ గులివిందలపేటకు గ్రావెల్ రహదారి మంజూరైందని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పతివాడ అప్పలనాయుడు తెలిపారు. ఈ మేరకు బుధవారం గ్రామంలో పర్యటించి సమస్యలపై ఇంజినీరింగ్ అధికారి సత్యనారాయణతో చర్చించారు. పాడైన బోరుకు వెంటనే మరమ్మతులు చేయించారు. ఆయనతో పాటు గ్రామ ప్రజాప్రతినిధులు పిన్నింటి నారాయణరావు, ఎడ్ల రామకృష్ణ, తదితరులున్నారు.

ఈ క్రాప్ తప్పనిసరి



ఈ క్రాప్ ప్రక్రియను పరిశీలిస్తున్న ఏఓ పూర్ణిమ, తదితరులు

నెల్లిమర్ల రూరల్: రైతులు ఈ క్రాప్‌లో పంటల వివరాలను తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని ఏఓ పూర్ణిమ సూచించారు. మండలంలోని గుషిణిలో జరుగుతున్న ఈ క్రాప్ నమోదు ప్రక్రియను బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, గ్రామ స్థాయి వ్యవసాయ సిబ్బంది రైతుల వద్దకు వెళ్లి పంటల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. అన్ని గ్రామాల్లో ఈక్రాప్ ప్రక్రియ శతశాతం పూర్తి కావాలని ఆదేశించారు. కార్యక్రమంలో వ్యవసాయ సలహా మండలి చైర్మన్ జమ్ము అప్పలనాయుడు, ఏఈఓ నాగరాజు, జమ్ము సత్తిబాబు, తదితరులు పాల్గొన్నారు.

రహదారి ప్రమాదాల నియంత్రణకు సహకరించాలి

విజయనగరం క్రైమ్: రహదారి ప్రమాదాల నియంత్రణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని వన్‌టౌన్ సీఐ బి.వెంకటరావు పిలుపునిచ్చారు. ఈ మేరకు బుధవారం రాత్రి స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఆటో డ్రైవర్లకు రహదారి భద్రత నియమాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రమాదాల నియంత్రణకు డ్రైవర్లందరూ భద్రతా ప్రమాణాలు పాటించాలన్నారు. కార్యక్రమంలో ఎస్సైలు భాస్కరరావు, అశోక్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

వైకుంఠ నారాయణుడికి ప్రత్యేక పూజలు



వైకుంఠనారాయణునికి పూజలు నిర్వహిస్తున్న అర్చకుడు

విజయనగరం రూరల్: జిల్లా కేంద్రం శివారులో గల ప్రముఖ ఆధ్యాత్మిక, పర్యాటక కేంద్రమైన రామనారాయణంలో వైకుంఠనారాయణునికి ప్రత్యేక పూజలు చేశారు. శ్రవణ నక్షత్రాన్ని పురస్కరించుకుని దేవాలయం అర్చకులు చాణక్య, శ్రీ హర్షల ఆధ్వర్యంలో శ్రీదేవి, భూదేవి సమేత వైకుంఠనారాయణునికి బుధవారం ఉదయం వేదమంత్రాల నడుమ స్నపనము, పంచామృతాభిషేకాలు, అర్చన, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్సవంలో ఎన్‌సీఎస్ ట్రస్ట్ సభ్యులు నారాయణం శ్రీనివాస్, నీరజవల్లి దంపతులు, భక్తులు పాల్గొన్నారు.

శ్రీ క్షేత్రంలో....



పూజలు నిర్వహిస్తున్న అర్చకులు

ప్రముఖ భారతీయ తత్వదర్శన కేంద్రం శ్రీ క్షేత్రమ్‌లో కొలువైన అష్టలక్ష్మీ సమేత ఐశ్వర్య వేంకటేశ్వరస్వామి దేవాలయంలో వేంకటేశ్వరస్వామికి పంచామృత అభిషేకాలు, అర్చన, ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు చామర్తి శ్రీనివాస రమేష్ ఆచార్యులు, చామర్తి రమేష్ ఆచార్యులు ఆధ్వర్యంలో జరిగిన పూజా కార్యక్రమాల్లో దేవాలయం ధర్మకర్తలు దుర్గా బాలాజీ, ఉమాదేవి దంపతులు, భక్తులు పాల్గొన్నారు

పేదల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

- డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి



విజయనగరం : 49వ డివిజన్ లో జరిగిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి, నగర మేయర్, తదితరులు

విజయనగరం: రాష్ట్రంలో పేద కుటుంబాల ఆర్థిక అభివృద్ధే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. నగరంలోని 49వ డివిజన్ గాజులరేగలోని ఆచంట కాలనీ నుంచి బుధవారం సాయంత్రం జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న పథకాలపై ఆరా తీశారు. నాలుగేళ్లలో ఒక్కో కుటుంబానికి ఎంత లబ్ధి చేకూరినదీ వివరిస్తూ ముఖ్యమంత్రి సందేశంతో కూడిన బుక్‌లెట్లను పంపిణీ చేవారు. అలాగే ప్రభుత్వ పాలనపై ప్రజాభిప్రాయడం అడుగగా.. తామంతా సంతోషంగా ఉన్నట్లు ప్రజలు బదులిచ్చారు. ఈ సందర్భంగా మేయర్ వెంపడాపు విజయలక్ష్మి మాట్లాడుతూ.. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో రాష్ట్రంలో సుపరిపాలన సాగుతోందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఆదేశాలతో స్థానిక డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి అన్ని ప్రాంతాలలో పర్యటిస్తూ ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నారన్నారు. డిప్యూటీ మేయర్ లయాయాదవ్ మాట్లాడుతూ, అర్హతే ప్రామాణికంగా ప్రతి ఒక్కరికీ సంక్షేమ కార్యక్రమాలు, ధ్రువపత్రాలు అందిస్తున్నట్లు చెప్పారు. జగనన్న సురక్ష పథకం కింద సులభతరమైన రీతిలో ఉచితంగా ధ్రువపత్రాలు అందించడం గొప్ప విషయమన్నారు. నగరంలోని అన్ని డివిజన్లలో అనేక అభివద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని చెప్పారు. కార్యక్రమంలో డివిజన్ ఇన్‌చార్జ్ కె రాజా, కార్పొరేటర్ ఎన్ .ఆదినారాయణ, పలువురు వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

హామీలన్నీ అమలు..

విజయనగరం: ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలన్నీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేశారని మేయర్ వెంపడాపు విజయలక్ష్మి, వైఎస్సార్‌సీపీ జోనల్ ఇన్‌చార్జ్ కోలగట్ల కృష్ణారావు అన్నారు. నగరంలోని 11వ డివిజన్ రామకృష్ణ పాఠశాల నుంచి ప్రారంభమైన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల అమలు తీరును వివరిస్తూ, ముఖ్యమంత్రి సందేశంతో కూడిన బుక్‌లెట్లను పంపిణీ చేశారు. అలాగే స్థానిక సమస్యలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా జోనల్ ఇన్‌చార్జ్ కోలగట్ల కృష్ణారావు, పార్టీ నాయకుడు సిద్ధాంతపు అప్పారావు మాట్లాడుతూ, ఇచ్చిన మాట ప్రకారం నవరత్నాలను అమలు చేస్తూ ప్రజలకు మరింత చేరువుగా సంక్షేమ పథకాలను అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అని కొనియాడారు. ఇంటింటికీ వెళుతుంటే ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలతో ప్రజలలో ఆనందం వ్యక్తం అవుతుందన్నారు. మరోసారి ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని, శాసనసభ్యుడిగా కోలగట్ల వీరభద్రస్వామిని గెలిపించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ ప్రసాదరావు, వైఎస్సార్‌సీపీ నాయకులు గుజ్జల నారాయణరావు, వెంపడాపు శ్రీనివాసరావు, గౌరి, తదితరులు పాల్గొన్నారు.



నెల్లిమర్ల రూరల్: గుషిణిలో లబ్ధిదారులకు పథకాలు వివరిస్తున్న ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు



విజయనగరం: గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో నగర మేయర్ విజయలక్ష్మి, కోలగట్ల కృష్ణారావు, తదితరులు

ఇది చేతల ప్రభుత్వం..

నెల్లిమర్ల రూరల్: గత టీడీపీ ప్రభుత్వం మాదిరిగా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని, చేతల ప్రభుత్వమని ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు అన్నారు. దీనికి నిదర్శనమే నవరత్నాల పేరుతో సాగుతున్న అభివృద్ధి అని చెప్పారు. మండలంలోని గుషిణి గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ముఖ్యమంత్రి సందేశంతో కూడిన బుక్‌లెట్లను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, దేశంలోని ఏ రాష్ట్రంలో లేని విధంగా గ్రామాల్లో సచివాలయ వ్యవస్థను అందుబాటులోకి తీసుకువచ్చి ప్రజలకు పారదర్శకంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం విద్య, వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు. అభివృద్ధిని చూసి ఓర్వలేక ప్రతి పక్షాలు ఎల్లో మీడియా ద్వారా ప్రభుత్వంపై విషం కక్కుతున్నాయని మండిపడ్డారు. సంక్షేమ పాలనను అందిస్తున్న ముఖ్యమంత్రిని మరోసారి ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో డీసీసీబీ వైస్ చైర్మన్ చనమల్ల వెంకటరమణ, జెడ్పీటీసీ సభ్యుడు గదల సన్యాసినాయుడు, వైస్ ఎంపీపీలు పతివాడ సత్యనారాయణ, సారిక వైకుంఠం, టూరిజం బోర్డు డైరెక్టర్ రేగాన శ్రీనివాసరావు, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ జమ్ము అప్పలనాయుడు, సర్పంచ్ జమ్ము సన్యాసమ్మ, ఎంపీటీసీ సభ్యురాలు చనమల్ల స్వాతి, సచివాలయ కన్వీనర్ జమ్ము సత్తిబాబు, ఎంపీడీఓ గిరిబాల, ఈఓపీఆర్డీ భానోజీరావు, తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబువి మాయ మాటలు

- జగనన్న పథకాలకే పేర్లు మార్చి ప్రకటన
- 43వ డివిజన్‌లో రూ.36.30 లక్షలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి



43వ డివిజన్‌లో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేస్తున్న డిప్యూటీ స్పీకర్ కోలగట్ల, తదితరులు

విజయనగరం: శంకుస్థాపనల మాస మహోత్సవాలలో భాగంగా 43వ డివిజన్ పాల్‌నగర్ 1వ లైన్‌లో వివిధ అభివృద్ధి పనులకు డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి బుధవారం శంకుస్థాపనలు చేశారు. రూ.36.30 లక్షలతో రహదారులు, కాలువల నిర్మాణాలకు శ్రీకారం చుట్టారు. అభివృద్ధి పనులు చేపట్టేందుకు విచ్చేసిన ఆయనకు స్థానికులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. శంకుస్థాపనల అనంతరం వైఎస్సార్‌సీపీ జోనల్ ఇన్‌చార్జ్ డాక్టర్ వీఎస్ ప్రసాద్, స్థానిక కార్పొరేటర్ దాసరి సత్యవతి మాట్లాడుతూ, నగరాభివృద్ధికి డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. తమ డివిజన్లో అనేక అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారన్నారు. శంకుస్థాపనలు చేయడమే కాకుండా ఆ పనులు పూర్తయ్యే విధంగా ప్రత్యేక శ్రద్ధ కనబరచడం విశేషమన్నారు. గతంలో శత, ద్విశత శంకుస్థాపనలు చేసి ఆ పనులు పూర్తి చేశారని, ప్రస్తుతం శంకుస్థాపన మాస మహోత్సవాలుగా నెల రోజులపాటు ప్రతిరోజు ఏదో ఒక ప్రాంతంలో పనులకు శంకుస్థాపనలు చేస్తున్నారని తెలిపారు. అంతకుముందు కోలగట్ల మాట్లాడుతూ, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మాయ మాటలు చెబుతూ ప్రజల వద్దకు వస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి జగనన్న పథకాలకే పేర్లు మార్చి చంద్రబాబు తన మేనిఫెస్టో ద్వారా ప్రకటించడం సిగ్గుచేటని ఎద్దేవా చేశారు. కార్యక్రమంలో మేయర్ విజయలక్ష్మి, కార్పొరేటర్ వింత ప్రభాకరరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు వెంకీ, మహేష్ పాల్గొన్నారు.

మత్తు పదార్థాలకు దూరం



యువతకు అవగాహన కల్పిస్తున్న వన్‌టౌన్ సీఐ బి.వెంకటరావు

విజయనగరం టౌన్: యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని వన్‌టౌన్ సీఐ బి.వెంకటరావు అన్నారు. బుధవారం స్థానిక కోటలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మత్తు పదార్థాల వినియోగం వల్ల విచక్షణ కోల్పోతూ నేరస్తులుగా మారుతున్నారన్నారు. మత్తుపదార్థాల వల్ల కలిగే అనర్థాల వల్ల అనుకున్న లక్ష్యాలను చేరుకోలేరని తెలిపారు. చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ, అనుకున్న లక్ష్యాన్ని చేరుకుని తల్లిదండ్రుల కలలను నిజం చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్సై భాస్కరరావు, సిబ్బంది, కళాశాల అధ్యాపకులు, అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

విజయనగరం క్రైమ్: గ్రామాల్లోని సమస్యలు తెలుసుకుని పరిష్కరిస్తామని రూరల్ ఎస్సై గణేష్ తెలిపారు. పోలీస్ దత్తత గ్రామమైన గుంకలాంను సిబ్బందితో కలిసి బుధవారం రాత్రి ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ప్రజలతో మాట్లాడుతూ, ఎవరైనా సరే ఉద్యోగాలిప్పిస్తామని మోసం చేసేందుకు చూస్తే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. సైబర్ నేరాలు, ప్రస్తుతం జరుగుతున్న నేరాలు, దొంగతనాలు, ట్రాఫిక్ భద్రత నియమాలు , పోక్సో యాక్ట్, తదితర వాటిపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీసులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

చెత్త వర్గీకరణపై అవగాహన కల్పించండి

- కార్పొరేషన్ కమిషనర్ రెడ్డి శ్రీరాములనాయుడు



రింగ్‌రోడ్‌లో గల ట్రాన్సిస్టేషన్ పరిసరాలను పరిశీలిస్తున్న కమిషనర్ రెడ్డి శ్రీరాములనాయుడు, తదితరులు

విజయనగరం: తడి, పొడి చెత్త వేరు చేయడంలో ప్రజలకు అవగాహన కల్పించాలని కార్పొరేషన్ కమిషనర్ ఆర్. శ్రీరాముల నాయుడు అన్నారు. రింగ్‌రోడ్‌లో గల ట్రాన్సిట్‌స్టేషన్‌ను బుధవారం సందర్శించి, చెత్త వర్గీకరణను పరిశీలించారు. అలాగే ట్రాన్సిట్‌స్టేషన్ నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పూర్తిస్థాయిలో చెత్త తీసుకురాని వాహనాల వివరాలు ఎప్పటికప్పుడు నమోదు చేసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా క్లీన్ ఆంధ్రప్రదేశ్ (క్లాప్) కార్యక్రమం అమలవుతోందని, అందుకు తగ్గట్లుగానే సిబ్బంది, కార్మికులు కృషి చేయాలని సూచించారు. ఇంకా కొన్ని ప్రాంతాల్లో చెత్త వర్గీకరణపై ప్రజలలో అవగాహన లోపించడానికి గల కారణాలను ప్రజారోగ్య అధికారిని అడిగి తెలుసుకున్నారు. ప్రజా చైతన్యంతోనే క్లాప్ విజయవంతం కాగలదన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. సచివాలయాల్లో వారీగా క్లాప్ యూజర్ చార్జీలను శతశాతం వసూలు చేయాలన్నారు. కార్యక్రమంలో ప్రజారోగ్య అధికారి కొండపల్లి సాంబమూర్తి, పారిశుధ్య పర్యవేక్షకుడు అంజిబాబు, కాంట్రాక్టర్ మత్స సత్యనారాయణ పాల్గొన్నారు.

పక్కాగా ఓటర్ల జాబితా

- కమిషనర్ బాలాజీ ప్రసాద్



బీఎల్‌ఓలకు అవగాహన కల్పిస్తున్న కమిషనర్ బాలాజీప్రసాద్

నెల్లిమర్ల రూరల్: పక్కాగా ఓటర్ల జాబితా తయారు చేయాలని నగర పంచాయతీ కమిషనర్ బాలాజీ ప్రసాద్ సూచించారు. బుధవారం స్థానిక నగర పంచాయతీ కార్యాలయంలో బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఓటర్ల జాబితాల్లోని ప్రతి ఓటర్‌కీ సంబంధించిన ఇంటి నంబర్‌ను పక్కాగా నమోదు చేయాలన్నారు. జాబితాల్లో ఓటరు ఫోటో, పేరు, ఇంటి నంబర్, జెండర్, వయసు వంటివి సరిగా ఉన్నవీ లేనివీ చూసి, తప్పులుంటే సరిచేయాలని సూచించారు. మృతి చెందిన వారి పేర్లను జాబితా నుంచి తొలగించాలన్నారు. అలాగే శాశ్వతంగా గ్రామం నుంచి వెళ్లిపోయిన వారి పేర్లు, వివాహం జరిగి వేరే ప్రాంతాల్లో ఉంటున్న వారి పేర్లను జాబితాలో సరి చూసుకొని తొలగింపు చర్యలు చేపట్టాలన్నారు. 2024 జనవరి 1 నాటికి 18 ఏళ్ల వయసు నిండిన వారందరినీ కొత్త ఓటర్లుగా నమోదు చేయాలని సూచించారు. కార్యక్రమంలో మేనేజర్ విశ్వేశ్వరరావు పాల్గొన్నారు.

జూదరుల అరెస్ట్

విజయనగరం క్రైమ్: మండల పరిధిలోని జొన్నవలస గ్రామ శివారులో పేకాటాడుతున్న ఐదుగురు వ్యక్తులను రూరల్ పోలీసులు బుధవారం అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి 29 వేల 50 రూపాయల నగదు స్వాధీనం చేసుకున్నామని రూరల్ ఎస్సై గణేష్ తెలిపారు. కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

మణిపూర్‌లో శాంతి నెలకొల్పాలి



కొవ్వొత్తుల ర్యాలీలో పాల్గొన్న ప్రజా సంఘాల ప్రతినిధులు

విజయనగరం అర్బన్: మణిపూర్‌లో శాంతి నెలకొల్పి, నగ్నంగా మహిళలను ఊరేగించి హత్య చేసిన దుండగులను శిక్షించాలని పలువురు ప్రజా సంఘాల ప్రతినిధులు డిమాండ్ చేశారు. ఈ మేరకు గురజాడ విజ్ఞాన కేంద్రం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. కోట జంక్షన్ నుంచి మూడు లాంతర్ల వరకు ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ, మూడు నెలలుగా మణిపూర్‌లో ఘర్షణలు జరుగుతున్నా డబుల్ ఇంజిన్ ప్రభుత్వాలు స్పందించక పోవడం అన్యాయమన్నారు. ప్రజాస్వామ్య దేశమా లేక నియంతృత్వ దేశమా అని ప్రశ్నించారు. మణిపూర్‌లో మత ఘర్షణలు రెచ్చగొట్టి మహిళలు, పిల్లలే లక్ష్యంగా దాడులు, చంపడాలు చేయడం దుర్మార్గమన్నారు. హింసను ప్రేరేపించే విధంగా మోదీ ప్రభుత్వం వ్యవహరిస్తోందని ఆరోపించారు. గురజాడ విజ్ఞాన కేంద్రం జిల్లా కమిటీ కన్వీనర్ కె.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగిన ర్యాలీలో జేవీవీ నాయకులు డాక్టర్ ఎంవీఎస్ వెంకటరావు, రమణ ప్రభాత్, రాజగోపాల్, యుఎస్ రవికుమార్, శశిధర్, ఉపాధ్యాయులు జీఎస్ చలం, బుకారి బాబు, ఇన్సూరెన్స్ ఉద్యోగి ఎం.శ్రీనివాస, ప్రజా సంఘాల నాయకులు పి.వెంకటరమణ, సతీష్, హరీష్, విద్యార్థులు, మహిళల పలువురు పాల్గొన్నారు.

మాతా, శిశు సంరక్షణే ప్రభుత్వ ధ్యేయం



డెంకాడ: మోపాడలో గర్భిణులు, బాలింతలకు రేషన్ అందజేస్తున్న ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు, తదితరులు

- ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు

నెల్లిమర్ల రూరల్: గర్భిణులు, బాలింతల ఆరోగ్యంపై సీఎం జగన్ మోహన్‌రెడ్డి ప్రత్యేక శ్రద్ధ చూపించారని ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు అన్నారు. మండలంలోని గుషిణిలో టేక్ హోమ్ రేషన్ పంపిణీ విధానాన్ని బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అంగన్‌వాడీ కేంద్రాలకు వెళ్లి పౌష్టికాహారం తినేందుకు గర్భిణులు, బాలింతలు ఇష్టపడడం లేదన్నారు. దీంతో ఆ విధానానికి స్వస్తి చెప్పి ఇంటికే రేషన్ సరుకులు పంపిణీ చేసే గొప్ప కార్యక్రమానికి ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి శ్రీకారం చుట్టారన్నారు. గోరుముద్ద పథకంతో ఇప్పటికే అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు నాణ్యమైన భోజనం అందిస్తున్నామని చెప్పారు. భావితరాల పౌరులు ఆరోగ్యంగా ఉండాలనే లక్ష్యంతోనే నూతన కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. టేక్ హోమ్ రేషన్ పంపిణీ విధానం పకడ్బందీగా అమలు చేయాలని అధికారులకు సూచించారు. గర్భిణులు, బాలింతలు ప్రభుత్వం సమకూర్చిన పౌష్టికాహార కిట్లను సద్వినియోగపరుచుకుని ఆరోగ్యంగా ఉండాలన్నారు. అనంతరం తల్లిపాల వారోత్సవాలను ప్రారంభించి పలు సూచనలు అందించారు. ఈ సందర్భంగా 15 మంది గర్భిణులకు సంప్రదాయబద్ధంగా సామూహిక సీమంతం చేశారు. ఒక్కో గర్భిణికి చీర, స్వీట్లతో పాటు ఒక్కొక్కరికీ రూ.500 చొప్పున నగదును ఎమ్మెల్యే స్వయంగా అందజేశారు. ఇంటికే రేషన్ పంపిణీ చేయడంపై లబ్ధిదారులు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో డీసీసీబీ వైస్ చైర్మన్ చనమల్ల వెంకటరమణ, జెడ్పీటీసీ సభ్యుడు గదల సన్యాసినాయుడు, ఎంపీడీఓ గిరిబాల, సీడీపీఓ సత్యవతి, సూపర్‌వైజర్, జ్యోతి, సర్పంచ్ జమ్ము సన్యాసమ్మ, ఎంపీటీసీ సభ్యురాలు చనమల్ల స్వాతి, టూరిజం డైరెక్టర్ రేగాన శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీలు పతివాడ సత్యనారాయణ, సారిక వైకుంఠం, నాయకులు జమ్ము అప్పలనాయుడు, సత్తిబాబు, గోవిందరావు, తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యంగా ఉండాలన్న లక్ష్యంతో..

డెంకాడ: గర్భిణులు, బాలింతలు ఆరోగ్యంగా ఉండాలన్న లక్ష్యంతో జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వం పౌష్టికాహారంతో కూడిన కిట్లను టేక్ హోమ్ రేషన్ కార్యక్రమం ద్వారా అందజేస్తోందని ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు అన్నారు. భోగాపురం ప్రాజెక్ట్ స్థాయిలో డెంకాడ, భోగాపురం, పూసపాటిరేగ మండలాల పరిధిలో ఈ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే అప్పలనాయుడు చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గర్భిణులు ఆరోగ్యంగా ఉండడం వల్ల పుట్టే పిల్లలు ఆరోగ్యంగా ఉంటారన్నారు. బాలింతలు పౌష్టికాహారంతో కూడిన టేక్ హోమ్ రేషన్ తీసుకోవడం ద్వారా తల్లీబిడ్డ ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ బంటుపల్లి వాసుదేవరావు, వైస్ ఎంపీపీ పిన్నింటి తమ్మునాయుడు, ఐసీడీఎస్ భోగాపురం సెక్టార్ సీడీపీఓ ఎస్తేరాణి, సూపర్‌వైజర్ సత్యవతి, తదితరులు పాల్గొన్నారు.



విజయనగరం ఫోర్ట్: గర్భిణులకు టేక్ హోమ్ రేషన్ కిట్ అందజేస్తున్న కార్పొరేటర్ శ్రీను

వీటీ అగ్రహారంలో...

విజయనగరం ఫోర్ట్: మాతా, శిశు సంరక్షణే తమ ప్రభుత్వ ధ్యేయమని కార్పొరేటర్ చందక శ్రీను తెలిపారు. స్థానిక వీటీ అగ్రహారం అంగన్‌వాడీ కేంద్రంలో వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారాన్ని నేరుగా ఇంటికే పంపించేవిధంగా తమ ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ అనురాధ, తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారం తీసుకోవాలి

పూసపాటిరేగ: గర్భిణులు పోషక విలువలతో కూడిన ఆహారం తీసుకోవాలని జేసీఎస్ కన్వీనర్ మహంతి శ్రీనివాసరావు అన్నారు. బుధవారం స్థానిక యాతపేట అంగన్‌వాడీ కేంద్రం పరిధిలోని గర్భిణులకు పౌష్టికాహారం కిట్లు అందజేశారు. అలాగే తల్లిపాల వారోత్సవాలను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం సరఫరా చేస్తున్న పౌష్టికాహారాన్ని గర్భిణులు, బాలింతలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అంగన్‌వాడీ కార్యకర్తలు ఇచ్చిన సూచనలు, సలహాలను పాటించినట్లయితే పుట్టబోయే బిడ్డలు ఆరోగ్యవంతంగా ఉంటారని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ టి. సీతారాం, సూపర్‌వైజర్ రాజేశ్వరి తదితరులు ఉన్నారు.

కొప్పెర్లలో...

మండలంలోని కొప్పెర్ల అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవం నిర్వహించారు. గ్రామప్రజాప్రతినిధులు పుప్పాల లక్ష్మీనారాయణ, లంకలపల్లి రాజారావు, కార్యకర్త శేషు, ఉమా, తదితరులు పాల్గొన్నారు. అలాగే నడిపల్లిలో తల్లిపాల వారోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ లంకలపల్లి గాయత్రి, లంకలపల్లి శ్రీనివాసరావు, కార్యకర్త ఎస్. అనిత తదితరులు పాల్గొన్నారు.



పూసపాటిరేగ: పౌష్టికాహార కిట్లు అందజేస్తున్న జేసీఎస్ కన్వీనర్ శ్రీనివాసరావు, తదితరులు



భోగాపురం: గుడివాడలో గర్భిణులు, బాలంతలకు సరుకులు పంపిణీ చేసిన అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు, కార్యకర్తలు

గర్భిణులకు వరం వైఎస్సార్ సంపూర్ణ పోషణ

భోగాపురం: గర్భిణులు, బాలింతల ఆరోగ్య సంరక్షణకు ప్రభుత్వం వైఎస్సార్ సంపూర్ణ పోషణ అభియాన్ ద్వారా పౌష్టికాహారాన్ని అందిస్తోందని అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు నాగమణి, శాంతిలత తెలిపారు. మండలంలోని భోగాపురం 2, 3, గుడివాడ అంగన్‌వాడీ కేంద్రాలలో టేక్ హోమ్ రేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, సిబ్బంది పాల్గొన్నారు.

సమయస్ఫూర్తిగా మెలగాలి



ఆస్పత్రి సిబ్బందికి అగ్ని ప్రమాదాలపై అవగాహన పరుస్తున్న అగ్నిమాపక సిబ్బంది

విజయనగరం క్రైమ్: ఆస్పత్రుల్లో అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు డాక్టర్లు, సిబ్బంది సమయస్ఫూర్తితో మెలగాలని అగ్నిమాపక జిల్లా సహాయకాధికారి వి.సోమేశ్వరరావు తెలిపారు. స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ వెనుకనున్న శ్రీసాయి పీవీఆర్ ఆస్పత్రిలో బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆస్పత్రుల్లో అగ్ని ప్రమాదాలు జరిగిన సమయంలో లోపల ఉండే రోగులను ఏవిధంగా బయటకు తీసుకురావాలో వివరించారు. అలాగే ఎలక్ట్రికల్ షార్ట్ సర్క్యూట్ జరగకుండా ఎటువంటి చర్యలు తీసుకోవాలో అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆస్పత్రి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.